# నల్లమలకు నీళ్లిచ్చింది సీఎం కేసీఆరే

❍ ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు ❍ కారు గుర్తుకు ఓటేస్తేనే మరింత అభివృద్ధి



అమ్రాబాద్: పదరలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



లింగాల: కోమటికుంటలో ప్రచారంలో బొడ్డెమ్మ ఆడుతున్న మహిళలు

అమ్రాబాద్/ఉప్పునుంతల/లింగాల, నవంబర్ 17: అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అమ్రాబాద్, పదర మండలాల్లోని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఓటర్లను కలుసుకుని బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. నల్లమల ప్రాంతంలో తాగునీటి గోసను తీర్చిన సీఎం కేసీఆర్‌ను, స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజును మళ్లీ గెలిపించుకుంటే, మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. మన కష్టాలు తీర్చిన గులాబీ జెండాను గుర్తుంచుకొని కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**కారునే గెలిపిద్దాం..**

సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అచ్చంపేట పాలశీతలికరణ కేంద్రం చైర్మన్ గోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవిందర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పునుంతల మండలంలోని గట్టుకాడిపల్లి, మొల్గరలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి గువ్వల బాలరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో నాయకులు సుమన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, శ్రీను, గణేశ్, సుధాకర్, పర్వతాలు, ఎల్లయ్యయాదవ్ పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి ఆదరించండి**

అభివృద్ధిని చూసి గులాబీపార్టీని ఆదరించాలని, బీఆర్‌ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం లింగాల మండలంలోని కోమటికుంట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించగా మహిళలు బొడ్డెమ్మలు ఆడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను పాటల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నిరంతరం కృషి చేసి పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేశారని అన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేసే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజుకు భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బచ్చన్న, నాయకులు పాల్గొన్నారు.



ఉప్పునుంతల: గట్టుకాడిపల్లిలో ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు



డిండిచింతపల్లిలో రాములు మృతదేహానికి నివాళులర్పిస్తున్న విప్ గువ్వల బాలరాజు

## మృతుడి కుటుంబానికి పరామర్శ

వంగూరు, నవంబర్ 17: మండలంలోని డిండిచింతపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు మేడమోని మధు తండ్రి రాములు(80) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శుక్రవారం గ్రామానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ నేత మధు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## గువ్వల గెలుపు ఖాయం



కొండనాగులలో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

బల్మూర్, నవంబర్ 17: అచ్చంపేట ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు గెలుపు ఖాయమని ఆయన సతీమణి గువ్వల అమల, ఎంపీపీ అరుణ అన్నారు. శుక్రవారం ఆమె కార్యకర్తలతో కలిసి కొండనాగులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా గులాబీ శ్రేణులు గువ్వల కోసం జోరుగా ప్రచారం చేయడంతో మూడోసారి ఎమ్మెల్యే గా గువ్వల గెలుపొందుతారని అన్నారు. అధేవిధంగా ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు ఉదయం, సాయంత్రం ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరాలని సూచించారు. కార్యక్రమంలో కరుణాకర్ రావు, గోపాల్‌నాయక్, చుక్కారెడ్డి, సుదర్శన్ రావు, రాజేందర్ గౌడ్, ప్రేమ్‌రావు, అశోక్‌రావు పాల్గొన్నారు.

## దాడి చేసిన వంశీకృష్ణను అరెస్టు చేయాలి

■ అణగారిన కులాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రాములు

అచ్చంపేట, నవంబర్ 17: నియోజకవర్గంలోని కొందరు మాదిగ దళారులు మాదిగల ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ కాళ్ల దగ్గర తాకట్టుపెట్టారని, వారికి తగిన బుద్ధి చెప్పాలని అణగారిన కులాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొమ్ము రాములు మాదిగ అన్నారు. శుక్రవారం అచ్చంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగ బిడ్డ అయిన బీఆర్‌ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజును హత్య చేసేందుకు కుట్రపన్ని, దాడికి పాల్పడిన వంశీకృష్ణపై చట్టపరంగా కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అచ్చంపేటలో మాలల ఆధిపత్యం కోసం మాదిగలను అణచివేసేందుకు వంశీకృష్ణ, ఆయన రౌడీమూకలు భౌతికదాడులకు దిగడమేకాకుండా, అడుగడుగునా భయభ్రాంతులకు గురిచేసేలా వాహనాలను వెంబడిస్తూ హత్యా రాజకీయాలకు పూనుకుంటున్నారని అన్నారు. ఎన్నికల కమిషన్ విచారణ జరిపి అరెస్టు చేయాలని కోరారు. ఈ ప్రాంతంలోని మాదిగలు మేల్కొని కాంగ్రెస్ పార్టీని, వంశీకృష్ణను ఓడించి మాదిగల సత్తా చాటాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నేతలు కటిపాగ ఉస్సేన్‌మాదిగ, నరేశ్‌మాదిగ, చెన్నయ్యమాదిగ, యాదయ్యమాదిగ, రఘు మాదిగ, రత్నయ్యమాదిగ, సతీష్, కొమ్ము వెంకటేశ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలి

అచ్చంపేట టౌన్, నవంబర్ 17: జిల్లాలోని కస్తుర్బాగాంధీ బాలికల విద్యా సంస్థల్లో విద్యార్థినులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సమగ్ర శిక్ష అభియాన్ గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అచ్చంపేటలోని కస్తుర్బాగాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలని, ఆహార నాణ్యత ప్రమాణాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని, అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. విద్యాలయాల్లో ఉన్న ఆహారపు స్టాక్ నాణ్యతను పరిశీలించారు. కేజీబీవీలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న ఆహారం వివరాలు, వాటి నాణ్యత అంశాలపై విద్యార్థినులతో అడిగి తెలుసుకున్నారు. కిచెన్ పరిసరాలను, భోజనాన్ని పరిశీలించారు. తాగునీటి నాణ్యతపై రాజీ పడవద్దని సూచించారు. కిచెన్ శుభ్రంగా ఉంచడంతో పాటు, తాజా కూరగాయలు వాడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జీసీడీవో సూర్య చైతన్య, సిస్టమ్ అనాలిసిస్ సందీప్, ప్రత్యేక అధికారులు, సంబంధిత సీఆర్టీలు పాల్గొన్నారు.

## గువ్వలతోనే అభివృద్ధి సాధ్యం

వంగూరు, నవంబర్ 17: కారు గుర్తుకు ఓటేసి అచ్చంపేట ఎమ్మెల్యేగా మరోసారి గువ్వల బాలరాజును గెలిపించాలని మండల బీఆర్‌ఎస్ నాయకులు జిల్కర సైదులు కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని జాజాలలో గ్రామ మాజీ సర్పంచ్ జిల్కర సైదులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధిని, కాంగ్రెస్‌కు ఓటేస్తే కలిగే నష్టాలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



జాజాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

## బీఆర్‌ఎస్‌లోకి వంశీకృష్ణ అనుచరులు



పోతారెడ్డిపల్లిలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

వంగూరు, నవంబర్ 17: మండలంలోని పోతారెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వంశీకృష్ణ ముఖ్య అనుచరులు వార్డు సభ్యులు రాంచందర్, నాయకులు ప్రభాకర్, అర్జున్ శుక్రవారం ఎంపీపీ భీమమ్మ భర్త జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు లాలుయాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా లాలు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై నమ్మకం లేని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నారాయణ్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గల్లీగల్లీన దివ్యాంగుల ప్రచారం



ఇంటింటి ప్రచారంలో మహిళలకు వివరిస్తున్న దివ్యాంగులు

అచ్చంపేట టౌన్, నవంబర్ 17: అచ్చంపేట నియోజకవర్గంలోని కొండనాగులలో బీఆర్‌ఎస్ ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. శుక్రవారం కొండనాగులలో ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, తెలంగాణా రాష్ట్రంలో ప్రతి ఇంటికి, రైతుకు 24 గంటల కరెంటు అందుతుందని చెప్పారు. అభివృద్ధికి పాటు పడే నాయకుడు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపు కోసం కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంతియాజ్, విజయ్, రామస్వామి, మహేశ్, మల్లయ్య పాల్గొన్నారు.

## శ్రీశైల భ్రామరికి ఊయలసేవ

శ్రీశైలం, నవంబర్ 17 : శ్రీశైల మహా క్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిపిస్తున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. శుక్రవారం ఉదయం గ్రామదేవత అంకాలమ్మకు అభిషేకాలు చేసి వార పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ భ్రమరాంబ అమ్మవారికి ప్రీతికరమైన గులాబీ, గన్నేరు, దేవగన్నేరు, నందివర్ధనం, గరుడవర్ధనం, మల్లెలు, చామంతులతో పుష్పాలంకరణ చేసిన ఊయలలో స్వామి, అమ్మవార్లను ఊరేగించారు.